జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 11 | జూన్ | 2025 ◆ పేజీలు : 4

# పాలేరు మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ ను పరిశీలించిన సెంట్రల్ టీమ్ బృందం

- నీటి శుద్ధి వివరాలను తెలియజేసిన అధికారులు



**పాలేరు, జూన్ 10, ప్రజాజ్యోతి:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు, జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఇంటికి వెల్, పంపు హౌస్ లను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ పథకంలో భాగంగా కేంద్రం బృందం ఫైనాన్షియల్ అడ్వైజర్,

మిగతా 2 లో...





# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక
- చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చింతకాని ప్రజా జ్యోతి :** స్థానిక మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా

మిగతా 2 లో...



# ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది

- రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఓకే ఒక్క జిల్లా ఖమ్మం తీన్మార్ మల్లన్న

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు . 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్ల పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు .. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని 2018 ఎన్నికల్లో

మిగతా 2 లో...



# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం
- చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చింతకాని, ప్రజా జ్యోతి:** స్థానిక నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తు దారులకు తెలిపారు.ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు.భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన

మిగతా 2 లో...

## చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి





(మొదటి పేజీ తరువాయి...)

సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని,మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంధాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది



(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే , ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు . ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను , బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు , మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ , ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్ , పెళ్లూరి విజయ్ కుమార్ , పి ఆర్ దేవి , టీవీ రాజు , పల్లెపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు .

# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఇసుక



పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మి, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.హరితకు అభినందనల మందార మాల



**కల్లూరు జూన్ 10(ప్రజా జ్యోతి):**(ఫలహారశాలలో ఆకతాయిల ఆకృత్యాలను అరికట్టుటకు ఘటనాస్థలికి చేరుకొని వారి దుశ్చర్యలను ఆపే క్రమంలో తనపై జరిగిన ముష్కరుల మూకర దాడికి ప్రతిచర్యగా ఆకతాయి గూబ గుయ్యి మనిపించి వారి గుండెల్లో గుబులు పుట్టించి సాహసోపేతంగా ప్రవర్తించి ఆడది అభల కాదు ముష్కరుల పాలిట సాక్షాత్తు మహిషాసురమర్థిని అని నిరూపించుకొని పోలీస్ గౌరవాన్ని ఇనుమడింపజేసి బాధితులకు భరోసా కల్పిస్తూ దుష్టులను దునుమాడిన తీరు సమాజంలో సర్వజనులచే శహభాష్ అనిపించుకోవడమే కాకుండా అనుపమ రతకాంచన గృహాసన, వాహాన వస్త్ర మౌల్య,చందన రుచి రాన్నపాన సమస్త సంపదలన్నింటిని కలిపి ఒకేసారి చూసినా కలగనంత సంతోషం, సంతృప్తి,ఒక్క కల్లూరు రక్షకభట నిలయాధి కారిణి దుద్దిళ్ల హరితను చూస్తే కలుగుతుందన్నది అత్యుక్తి కాదని అది ఒక సహజోక్తి అని స్వీయ డిపార్టుమెంటు అధికారుల ప్రశంసలతోపాటుగా రాజకీయ పార్టీల నేతల చేత అభినందించబడుతూ అభినవ నారి శిరోమణిగా కీర్తించబడుతూ ఫైర్ బ్రాండ్స్ గా వేనోళ్ల కొన యాడబడుతున్న సందర్భంగా ఒక ముస్లిం సోదరుని మనసు ఆనంద పరవశమైన శుభతరుణంలో మందార మకరంధ మాధుర్యముతో ఓలలాడుతున్న వేళ హర్షాతి రేఖములను వెలిబుచ్చుతూ కవిత రూపమున ఈ నాలుగు పంక్తులు రచించనైనదని ఆరిఫ్ తెలిపారు.

## ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు.

- **మీ పిల్లల చదువుపై మాది భరోసా**
- **ఎంపీపీ ఎస్ మంగాపురం తండా ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్**



**నేలకొండపల్లి, జూన్ 10 ప్రజా జ్యోతి :** ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం కన్నా మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మంగాపురం తండా ఎంపీపీ ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ కోరారు.మంగళవారం మండలంలోని మంగాపురం తండాలోని పలు కాలనీ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మీ పిల్లవాడి పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తామని ఆనంద్ సార్ తెలిపారు .

## పాలేరు మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ ను పరిశీలించిన సెంట్రల్ టీమ్ బృందం





(మొదటి పేజీ తరువాయి...)

మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ జాయింట్ సెక్రెటరీ సంజిత్ ఆధ్వర్యంలో కొంతమంది కేంద్ర బృందం మూడురోజుల పాటు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించేందుకు కూసుమంచి మండలంలో పర్యటించారు.కాగా మొదటిగా పాలేరు గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. పాలేరు జలాశయంను, అక్కడ నుంచి సప్లే అవుతున్న నీటి లభ్యత వివరాలను ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇన్ టెక్ వెల్ వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న పంప్ హౌస్ లను కేంద్ర బృందం పరిశీలించారు. పంప్ హైస్ లో నీటి శుద్ధి, వాటర్ సప్లే, ప్రజలకు అందే తాగునీటి వివరాలను కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ లో పట్టుబడిన వాహనాల వేలం

- **ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రోహిబిషన్ మరియు ఎక్సయిజ్ స్టేషన్ ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో వివిధ గంజాయి,డ్రగ్స్ కేసులలో పట్టుబడిన (6) ద్విచక్ర వాహనాల వేలం 2వ సారి 12/06/2025 న వేలం వేయబడుతున్నది. నిబంధనలకు లోబడి నిర్వహించుటకు, ప్రోహిబిషన్, ఎక్సయజ్ డ్రగ్స్ డిస్పోసల్ కమిటీ నిర్ణయించడం జరిగింది కావున, వేలం లో పాల్గొనదలచిన సభ్యులు 12/06/2025 న ఉదయం 11:00 గంటలకు ప్రోహిబిషన్, ఎక్సయజ్ స్టేషన్, ఖమ్మం ఒకటినందు హాజరై నియమ నిబంధనలకు లోబడి పాల్గొనగలరు,వేలం నిర్వహించుటలో డ్రగ్స్ డిస్పోషల్ కమిటీ అంతిమ నిర్ణయం ప్రకటిస్తుందని తెలిపారు.

# నేడు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ బెట్టింగు వీటన్నింటిని ప్రభుత్వాలు అరికట్టాలి

- **షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**ఈ చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని యువతీ యువ కులను చైతన్యపరుస్తూ చైతన్య సైకిల్ బృందంతో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్,యాత్ర మేనేజర్ సత్తెనపల్లి నరేష్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వన్ టౌన్ ప్రాంతం తుమ్మలగడ్డ ఏరియాలో గత 12 రోజులుగా ఆన్లైన్ బెట్టింగు మాద్రగ ద్రవ్యాలు చెడు వేసీ నాలు బారిన పడుతు నిర్మూలకై యువ జన చైతన్యపరిచే విధంగా సైకిల్ యాత్ర నడుస్తుంది అందులో భాగం గా ఈరోజు చివరి రోజున వన్ టౌన్ ప్రాంతం తుమ్మలగడ్డ మసీదు ఏరి యాకి రావడం జరిగింది. యాత్రకు సంబంధించి భారీగా సంఘీభావం మద్దతుతో సిద్దం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగలి మీరా యొక్క అను చరులతో పూలు జల్లుతూ మద్దతు తెలిపారు.సంఘీభావాన్ని ప్రకటించా రు. కూరపాటి శ్రీనివాస్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం ఆ సభను ఉద్దేశించి యాత్ర రథసారథి షేక్ బషీరుద్దీన్ యాత్ర సారాంశం చెడు మార్గాలు యువత ఎలా బలి అవుతు న్నారో వివరించారు. డివైఎఫ్ఐ ఖ మ్మం డివిజన్ ఇంచార్జి ఎం ఏ జబ్బార్ మాట్లాడుతూ యాత్ర బృందానికి అభి నందనలు తెలిపారు అదే విధంగా రానున్న రోజుల్లో యువత చైతన్యం కావాలని చెప్పారు లేని యెడల యు వత చేడుమర్గల్లో ఎలా తయారవుతా రో కూడా వివరణ ఇచ్చారు.సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి నాగులమీరా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం యు వతీ యువకులపై నిర్లక్ష్యపు ధోరణి వీడనాడాలని వారికి సంక్షేమ పథకా లు అందించాలని కోరారు మహిళా సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.కె బేగం ,మహిళా సంఘం వన్ టౌన్ కార్యదర్శి భాగం అజిత, ఇరువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువ తీ యువకులను బలోపేతం చేయడం చెడు మార్గాల్లో వెళ్లకుండా వారిని చైత న్య పరుస్తూ కృషి చేస్తామని తెలియజే శారు. డివైఎఫ్ఐ వన్ టౌన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుగ్దేవ్ లను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ సభను ముగించారు.ఈ కార్యక్రమంలో డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దల ప్రభాకర్ డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చింతల్ రమేష్ డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు గుమ్మ ముత్తారావు డివైఎఫ్ఐ మరో ఉపాధ్య క్షుడు గడ్డం విజయ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు డివైఎ ఫ్ఐ జిల్లా నాయకులు గోపీనాథ్ ధీరజ్ వినయ్ వేణు మిగతా యాత్ర బృందం సంఘీభావం తెలిపిన వారిలో మున్వ ర్ పేట్ మజీద్ ప్రెసిడెంట్ అప్సర్, సెక్రటరీ షేక్.సోహిల్,వైస్ప్రెసిడెంట్లు జాకీర్, సోనీ , సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.కె బేగం,భాగం అజిత, ఉష, దాసరి నాగేశ్వరరావు, డాక్టర్ సుబ్బారావు, ఉమ్మినేని రాంబా బు, సత్తార్, శాఖ కార్యదర్శి షేక్ పా షా, కూరపాటి సతీష్, ఎస్.కె హుస్సే న్,మస్తాన్,మదర్,మరి కొంతమంది పార్టీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి

- **నిబంధనలు ఉల్లంఘిస్తే యాజమానుల పై కేసులు నమోదు కూసుమంచి సహాయ సంచాలకులు బీ.సరిత**



**నేలకొండపల్లి, జూన్ 10 ప్రజా జ్యోతి:**కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత హెచ్చరించారు. మండల కేంద్రం లోని రైతు వేదిక లో మంగ ళవారం విత్తన డీలర్లతో సమీక్ష సమావేశం లో ఆమె మాట్లాడారు... డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రికార్డుల ప్రకారం స్టాక్ లేకుంటే స్టాక్ ను సీజ్ చేసి యాజమాని పై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎరువులు కుత్రిమ కొరత సృష్టించే వారిపై శాఖ పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. రైతులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు కు రశీదు లు తీసుకోవాలని సూచించారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు విక్రయించే వారి పై తమకు సమాచారం అందించాలని సూచిం చారు. ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాల వద్ద ధరల పట్టిక ను ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని హెచ్చ రించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాధికారి యం.రాధ, డీలర్స్ ధీరా వత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, ఏఈవో లు అవినాష్, దుర భవాని, శిరీష తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో దుకాణాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.

## ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి వామపక్షాల నిరసన




**నేలకొండపల్లి, జూన్ 10 ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను చంపడాన్ని ఖండిస్తూ మంగళవారం సాయంత్రం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తొలుత సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినా దాలు చేస్తూ భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నారు. అనంతరం సిపిఐ(ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కర్నాటి భాను ప్రసాద్, ఎమ్మెల్ పార్టీ మాస్ లైన్ నాయకులు పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు.రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం దేశంలో ప్రతి పౌరుడు జీవిం చే హక్కు ఉందని రాజ్యాంగం చెపుతుందని రాజ్యాంగ విలువలను విస్మరిస్తూ నేడు బిజెపి ప్రభుత్వం ఆదివాసీలను హత్య చేయడం దారుణమన్నారు. అడవులలో బాక్సెట్ గనుల కోసం ఆదివాసీలను ఖాళీ చేయించాలని, ఆదివాసీల సంపదను ఈ దేశం నుండి బడా పెట్టుబడుదారుల కంపెనీలకు ధారతత్వం చేసేందుకే ఆపరేషన్ కగారును సృష్టించారని వారు విమర్శిం చారు. అడవులను ఖాళీ చేయించే పేరుతో ఆదివాసీలను చంపుతున్నారని తక్షణమే ఎన్కౌంటర్లను నిలిపేసి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు కట్టెకోల వెంకన్న మారుతి కొండలరావు, ఎడ్ల తిరపారావు, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురళీకృష్ణ, దుగ్గి నరసింహారావు, బిక్షం, సిపిఐ మండల సహాయ కారదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సైదారావు, కాల్వ కోటేశ్వరరావు, సామాల మల్లికార్జున్, పి నాగేశ్వరరావు, డి రామదాసు, పుల్లయ్య, అయోధ్య, ఎలమద్ది లెనిన్, సిపిఎం టౌన్ కార్యదర్శి చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి




**నేలకొండపల్లి, జూన్ 10 ప్రజా జ్యోతి :** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడు "మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని, రాజే శ్వరపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన హరికృష్ణ (32) తన కుమారుడు శివరామ్ ను తీసుకుని మంగళవారం గ్రామంలోని వ్యవసాయ బావి లో ఈత కొట్టేందుకు వెళ్లారు. తొలుత హరికృష్ణ బావి లోకి దూకి ఈత కొడుతున్నాడు. కుమారుడు కు ఈత నేర్పుతానని చెప్పి..బావిలోకి దిగమని అడిగాడు..కానీ కుమారుడు భయంతో రానన్నాడు. హరికృష్ణ ఈత కొడుతూ ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందాడు. మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉండి... మృత్యుఒడిలోకి చేరటంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు బోరున విలపించారు.

## అమ్మ మాట...అంగన్వాడీ బాట కార్యక్రమం



**నేలకొండపల్లి, జూన్ 10 ప్రజా జ్యోతి :**అంగన్వాడీ కేంద్రాలను మరింత బలో పేతం చేసి చిన్నారుల ప్రవేశాలను పెంచేందుకు ప్రభుత్వం విన్నూత కార్యక్ర మం ను మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ నెల 10 నుంచి 17 వరకు రోజు చిన్నారులను ఆకర్షించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు కార్యచరణ ను సిద్ధం చేశారు. తొలి రోజు అంగన్వాడీ కేంద్రంను అలంకరిం చి, తల్లిదండ్రులు, చిన్నారులకు స్వాగతం పలికారు. మండలం లోని రాజే శ్వరపురం,కోరట్లగూడెం అంగన్వాడీ టీచర్లు ఉమారాణి, బచ్చలకూరి నిర్మల లు మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడేళ్లు దాటిన పిల్లలను గుర్తించి వారి ఇళ్ల ను సందర్శించి కేంద్రాలలో చేరాలని కోరుతున్నట్లు తెలిపారు. 5 ఏళ్లు దాటిన చిన్నారులను పాఠశాలలో చేర్పించనున్నట్లు పేర్కొన్నారు. పోషణ వాటిక, కిచెన్ ఇతరత్రా అభివృద్ధి లబ్ధిదారులకు పోషకాహారం పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 17 న సామూహిక అక్షరభ్యాసం చేయిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసరావు

- **కార్యదర్శిగా ధర్మపురి వెంకటనారాయణ ఎన్నిక**

**బోనకల్,జూన్ 10,(ప్రజాజ్యోతి) :**మండల కేంద్రంలో సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసి సమావేశంలో మంగళవారం మున్నూరు కాపు మధిర ఇంచార్జ్ ఆళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మున్నూరు బోనకల్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,నూతన అధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ధర్మపురి వెంకటనా రాయణను ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది,మున్నూరు కాపు మహిళల నూతన అధ్యక్షులుగా ధర్మపురి విజయలక్ష్మి కార్యదర్శిగా రామిశెట్టి సునీతను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి వెంకటనారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపు సమస్యలపై అనినిత్యం పోరాటాలు చేస్తామని మండలంలో ఉన్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తనని గౌరవించి కార్యదర్శి పదవి ఇచ్చిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొన్నవారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు

- బడిబాటలో ఉపాధ్యాయులు




**బోనకల్,జూన్ 10,(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత,అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను నిర్వహిస్తున్నారు.మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఉపాధ్యాయులు ఎస్సీ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జయశంకర్,బడిబాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న ఉచిత విద్యను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఇప్పటికే ఉచిత యూనిఫామ్ ,పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరవేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు శారీరక,మానసిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఎక్కువ మంది పిల్లలను పాఠశాలలో చేర్పించి అత్యధిక మంది నమోదు అయ్యేలాగా కృషి చేయాలని గ్రామ ప్రజలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు అనిత, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు

- జక్కేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల
- ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి



**పాలేరు జూన్10 ప్రజా జ్యోతి :** ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం కన్నా మన ఊరి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జక్కేపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి కోరారు.మంగళవారం మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మీ పిల్లవాడి పూర్తి బాధ్యత తీసుకొని చక్కనైన విద్యను అందిస్తామని ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివిస్తామని ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగినది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తామని ఆమె తెలిపారు.

# పాఠశాలలో చేర్పించండి

- మీ పిల్లల చదువుకు మాది భరోసా
- కూసుమంచి ఉన్నత పాఠశాల బడిబాట






**పాలేరు జూన్10 ప్రజా జ్యోతి :** పాఠశాలలో చేర్పించండి. మీ పిల్లల చదువుకు మాది భరోసా అంటూ కూసుమంచి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట నిర్వహించారు. మండల పరిధిలోని నర్సింహుల గూడెం, ఎర్రగడ్డ తండా, దుబ్బతండా, చౌటపల్లి, గైగొళ్లపల్లి, సంధ్యాతండా, హత్యతండా, లాల్ సింగ్ తండా, పూరియతండా, ఉడతల గూడెం , సూర్యాపేట జిల్లా మోతె మండలం గోపతండా గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డతండాలో ఉపాధిహామీ పనుల వద్ద కూలీలను కలిసి పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు కోరారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో చదివి ఐఐటీ జమ్మూ కశ్మీర్ లో సీటు సాధించిన విద్యార్థిని రమ్యను అభినందించారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో జిల్లాలలోనే అత్యధిక విద్యార్థులు ఉన్నారని, 45 మంది ఉపాధ్యాయులు ఉన్నారని వివరించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో పాఠశాల విద్యార్థిని సత్యసిస్రి 547 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు వివరించారు. విద్యార్థులకు వేర్వేరుగా ప్రభుత్వ హాస్టల్ వసతి కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ విక్రం రెడ్డి, సర్వర్ మియా, నరేశ్, హరీశ్, నాగరాజు, సీఆర్పీ జాఫర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు వేంసూర్ పాఠశాల

- ఉపాధ్యాయుడు రాంబాబు ను అభినందించిన జిల్లా విద్యా శాఖ అధికారి



**వేంసూర్ జూన్10(ప్రజా జ్యోతి):** జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణబోర్డు, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ పురస్కారం 2025ను అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూర్ జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ రాంబాబు ను, జిల్లా విద్యా శాఖ అధికారి మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాలల విభాగం లో ప్రకటించిన 3 పురస్కారాలలో ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం. జెడ్పీఎస్ఎస్ వేంసూర్ పాఠశాల కు ప్రథమ స్థానం దక్కింది. గత విద్య సంవత్సరంలో చేపట్టిన వివిధ పర్యావరణ స్నేహపూర్వక కృత్యలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ను సనత్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు ఆకుతోటి. రాంబాబు ఈ పురస్కారాన్ని పర్యావరణ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్.నదీమ్,మెంబర్ సెక్రటరీ రవి గుగులోతు చేతులమీదుగా అందుకున్నారు. జిల్లా నుంచి మన డాక్యుమెంట్ రాష్ట్ర పోటీలకు పంపిన మన జిల్లా సైన్స్ ఆఫీసర్ దుస్సా జగదీశ్వర్ రాంబాబును అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు పేరు తెచ్చిన రాంబాబు ను జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సీఎం వో ఎలగందుల రాజశేఖర్ గారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కే నరసింహారావు అభినందించారు.

## విజయవంతంగా ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు





**బోనకల్,జూన్ 10,(ప్రజాజ్యోతి):** స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నందు మే1వ తేది నుండి జూన్ 6వ తేది వరకు స్థానిక సీనియర్ క్రీడాకారుడు కోచ్ శాంతి స్నేహ యూత్ అమిరేసి అంగయ్య సారధ్యంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి పర్యవేక్షణ 35 రోజుల పాటు బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరము విజయవంతంగా ముగిసింది,ఈ శిబిరము నందు స్థానిక పాత క్రీడా కారులతో పాటు సుమారు 30 మంది నుతన క్రీడా కారులు ప్రతి రోజు ఉదయం సాయంత్రం పాల్గొని క్రీడా సాధన చేసారు.త్వరలో జరగబోయే సబ్ జ్యూనియర్ రాష్ట్ర పోటీలకు తగిన శిక్షణ తీసుకున్నట్లు కోచ్ తెలిపారు,క్రీడా కారుల అభ్యర్థన మేరకు ఈ శిక్షణ శిబిరము మరో 10 రోజుల పాటు పొడిగించినట్లు తెలిపారు,శిక్షణ శిబిరము ముగింపు రోజున జరిగిన అంతరగత ఆటలపోటీల్లో పాల్గొన్న క్రీడా కారులకు విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డివైఎస్ఓ పంపిన మెడల్స్ ను బహుకరించారు.ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన ఒక రోజు ఆటల పోటీల్లో నిర్వహించిన తాడు ఆటలో పాల్గొన్న క్రీడా కారులకు బహుమతులు అందజేసినట్లు కోచ్ అమిరేసి అంగయ్య తెలిపారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**పాలేరు జూన్ 10 ప్రజా జ్యోతి :** మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. మంగళవారం మండలం లోని నేలపట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలవ్యాప్తంగా రెండు టీంలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్, ఇతర ఆఫీస్ సిబ్బంది కొంతమందితో ఒక టీం, డిప్యూటీ తహసీల్దార్,సిబ్బందితో రెండవ టీంగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలపట్లలో టీం 1 నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులనుంచి 89 దరఖా స్తులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. మల్లాయిగూడెం గ్రామంలో టీ 2 నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 179 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటినీ సదస్సుల అనంతరం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమా ర్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు జ్యోతి, రాము, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.